పత్ర-పుష్పము

"తమ నేచర్‌ను సరళముగా మరియు సహనశీలముగా తయారుచేసుకున్నట్లయితే సదా హర్షితముగా ఉంటారు"

నిమిత్త టీచర్స్ మరియు సర్వ బ్రాహ్మణ పరివారానికి శుభ ప్రేరణలు - 20-05-26

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదా యొక్క అత్యంత స్నేహీ, సదా తమ ఆత్మిక నషాలో ఉంటూ మాయ యొక్క ప్రతి ఆటను సాక్షీగా చూసే, సదా హర్షితముగా ఉంటూ సర్వులను ఆకర్షితము చేసే నిమిత్త టీచర్ అక్కయ్యలు మరియు దేశ-విదేశాలలోని సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ-సోదరులు, ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతులను స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా - వర్తమాన సమయములో మీరందరూ తమ-తమ స్థానాలలో చాలా మంచి తపస్య చేస్తూ ఉండవచ్చు. ప్రతి నెల మధుబన్ నుండి విశేషంగా యోగ తపస్య కొరకు హోమ్ వర్క్ పంపించడం జరుగుతుంది. దాని అనుసారంగా అందరూ తమ మనసా శక్తులతో మొత్తము విశ్వానికి సకాష్‌ను అందిస్తూ తమ శ్రేష్ఠ వృత్తుల ద్వారా తమోగుణి వాయుమండలాన్ని పరివర్తన చేసే సేవ చేస్తూ వెళ్ళండి. వర్తమాన సమయంలో మధుబన్ అనంతమైన ఇంట్లో అన్ని స్థానాలలో చాలా సుందరమైన వెరైటీ సేవలు నడుస్తూ ఉన్నాయి. ఒకవైపు డబల్ లైట్ యోగ సాధన భట్టి, ఇంకొక వైపు వింగ్స్ యొక్క కార్యక్రమాలు మరియు రాజయోగ శిబిరాలు... సమయం ప్రతి సమయము ఇక్కడి శాంతి, పవిత్రత మరియు శక్తిశాలి వాయుమండలంలోకి అనేకాత్మలు వచ్చి బాగా రిఫ్రెష్ అయ్యి కొత్త ఉల్లాస-ఉత్సాహాలను తీసుకుని వెళ్తారు, ప్రపంచంలో నలువైపులా భయము, చింత మరియు ఒత్తిడి యొక్క వాతావరణం ఉంది, ఇటువంటి సమయంలో మధురమైన బాబా తమ అనంతమైన ఇంటిని తపస్యా కుండముగా, శాంతి కుండముగా తయారుచేశారు, ఇక్కడికి అందరూ చాలా మంచి అనుభూతులు చేసుకోవడానికి పరుగు-పరుగున చేరుకుంటారు.

ఈ జూన్ నెల అయితే మనందరి మధురమైన మమ్మా యొక్క మాసము, విశేషంగా మమ్మా యొక్క సాకార పాలన తీసుకునే ఆత్మలు వారి సాంగత్యం యొక్క చాలా మంచి అనుభవాలను వినిపిస్తారు. మన దాదీలు కూడా మమ్మా యొక్క అనేక విశేషతలను వినిపించారు, అది ఈ పత్రపుష్పములో మీ వద్దకు పంపించడం జరుగుతుంది. మమ్మా తమ జీవితంతో అందరికీ ఇదే పాఠాన్ని చదివించారు - ప్రతి ఘడియ అంతిమ ఘడియ, సదా ఎవరైడీగా ఉండాలి. బాబా యొక్క ప్రతి ఆజ్ఞపై "సరే బాబా, హాజీ బాబా" అంటూ మమ్మా నంబరువన్‌లోకి వెళ్లిపోయారు, ఆజ్ఞాపించేవారు ఆజ్ఞాపిస్తున్నారు అని వారు సదా అంటూ ఉంటారు. ఇప్పుడు మనమందరం కూడా వారిని ఫాలో చేస్తూ, సేవలతో పాటు మన సంపన్న మరియు సంపూర్ణ స్థితిని తయారుచేసుకోవాలి.

ఇప్పుడైతే ప్రియమైన బాప్‌దాదా యొక్క విశేషమైన సూచన ఏమిటంటే - పిల్లలు, మీ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి. సదా సాక్షీతనపు సీట్‌పై సెట్ అయి మాయ మరియు ప్రకృతి యొక్క పప్పెట్ షో ను మనోరంజన రూపంలో చూసేటువంటి అభ్యాసం చేయండి. ఏదైనా సీన్‌ను చూస్తూ - ఎందుకు, ఏమిటి, ఎలా... ఈ రకమైన ప్రశ్నలలో చిక్కుకోకూడదు. సరళత మరియు సహనశీలత గుణాన్ని ధారణ చేసి తమ అచంచలమైన, స్థిరమైన, ఏకరస స్థితని తయారుచేసుకోవాలి. బాబా అంటారు - పిల్లలు, సదా సంతోషంగా ఉండండి మరియు సంతోషపు ఖజానాను పంచండి. సంతోషపు అలను సర్వులలో వ్యాపింపజేయండి, ఇదే సత్యమైన సేవ. ప్రపంచము వారు దేనినైతే ఆపదగా భావిస్తారో, దానిని మీరు ఆటగా భావిస్తూ, సహనశీలత శక్తితో మనోరంజనాన్ని అనుభవం చేయండి. ఇప్పుడు తమ మరియు ఇతరుల గతాన్ని చూడకుండా సెకండ్‌లో ఫుల్ స్టాప్ పెట్టే అభ్యాసం చేయండి. ఏ విషయాన్ని అయినా విన్నా, చూసినా లేక చేసినా, అది చాలా సారయుక్తముగా ఉండాలి, ప్రతి విషయము యొక్క సారాన్ని చూసినట్లయితే సరళచిత్తముగా మరియు సదా హర్షితంగా ఉంటారు.

చెప్పండి, ఇటువంటి మధురమైన ప్రేమ భరితమైన అవ్యక్త ప్రేరణలను స్వరూపంలోకి తీసుకువస్తూ సదా ఏకరస స్థితిలో ఉండే అభ్యాసాన్ని చేస్తున్నారు కదా! అచ్ఛా - అందరికీ చాలా-చాలా స్మృతులు...

ఈశ్వరీయ సేవలో,

బి.కె.మోహిని

ముఖ్య ప్రశాసకురాలు, బ్రహ్మాకుమారీస్.

అవ్యక్త ప్రేరణలు

సదా హర్షితంగా ఉండేందుకు తమ నేచర్‌ను సరళంగా చేసుకోండి, సహనశీలురుగా అవ్వండి

1. మీ ముఖాన్ని సదా హర్షితముగా ఉంచుకోవడము – ఇది సంగమయుగము యొక్క అన్నింటికన్నా పెద్ద కానుక. ముఖముపై ఎప్పుడూ కూడా వ్యాకులతకు చెందిన రేఖలు ఉండకూడదు. ఏ విధముగా నిండు చంద్రుడు ఎంతో సుందరముగా అనిపిస్తాడో, అలా మీ ముఖము సదా హర్షితముగా ఉండాలి. మీ ముఖము ఎలా మెరుస్తూ ఉండాలంటే ఇతరులు కూడా మీ ముఖములో తమ రూపాన్ని చూసుకోగలగాలి, దీని కోసం మీ స్వభావాన్ని సరళముగా తయారుచేసుకోండి, సహనశీలురుగా అవ్వండి.

2. హర్షితముగా ఉండే గుణము పురుషార్థములో చాలా సహాయకారిగా అవ్వగలదు. కానీ మీ ముఖము ఎలా అయితే హర్షితముగా ఉంటుందో, అలాగే ఆత్మ కూడా సదా హర్షితముగా ఉండాలి. ఈ సహజ గుణాన్ని ఆత్మలోకి తీసుకురావాలి. సదా హర్షితముగా ఉంటే మాయకు చెందిన ఎటువంటి ఆకర్షణ కూడా ఆకర్షితము చెయ్యలేదు, ఇది బాబా ఇచ్చే గ్యారంటీ. కానీ సదా హర్షితముగా ఉండేందుకు మీ ఆత్మిక గౌరవములో ఉండాలి మరియు సహనశీలురై సాక్షీదృష్టాగా అయ్యి మాయ ఆటను చూడాలి.

3. సదా హర్షితముగా ఉండటము అనేది జ్ఞానానికి చెందిన గుణము, ఇందులో కేవలం ఆత్మికతను చేర్చాలి. హర్షితముగా ఉండే సంస్కారము కూడా ఒక వరదానము, ఇది అవసరమైన సమయములో చాలా సహయోగము ఇస్తుంది. ఎవరైతే స్వయం సదా హర్షితముగా ఉంటారో వారు ఎటువంటి మనసు కలవారినైనా హర్షితముగా చేస్తారు. ఈజీ నేచర్ కలవారు తమ సంతోషకరమైన హర్షిత ముఖముతో గంభీరమైన వాయుమండలాన్ని కూడా తేలికగా చేసేస్తారు.

4. సదా హర్షితముగా ఉండేవారి స్మృతిచిహ్నాన్ని విష్ణు రూపములో చూపించారు. విష్ణుమూర్తి క్షీరసాగరములో ప్రశాంతముగా పడుకుని జ్ఞాన స్మరణ చేస్తూ హర్షిస్తూ ఉన్నారు. కనుక హర్షితముగా ఉండేందుకు సాధనము – జ్ఞాన స్మరణ. ఎవరు ఎంతగా జ్ఞానాన్ని స్మరణ చేస్తూ ఉంటారో, వారు అంతగానే హర్షితముగా ఉంటారు. ఏ పరిస్థితి కూడా వారి ధైర్యాన్ని, ఉల్లాస–ఉత్సాహాలను తక్కువ చెయ్యలేదు. వారు సహనశీలతా శక్తితో ప్రతి పరిస్థితిని సహజముగా దాటివేస్తారు.

5. ప్రపంచములోని మనుష్యులు జీవించి ఉన్నా కానీ నిరాశ అనే చితిపై కూర్చుని ఉన్నారు. అటువంటి ఆత్మలను మరజీవాగా తయారుచేయండి, కొత్త జీవితాన్ని దానమివ్వండి. మీ భాగ్యశాలీ, హర్షిత ముఖము ద్వారా వారికి మానవ జీవితములో జీవించడాన్ని నేర్పించండి, మిమ్మల్ని చూసి వారిలో ధైర్యము, ఉల్లాస–ఉత్సాహాలు రావాలి. దీని కోసం మీ స్వభావాన్ని సరళముగా తయారుచేసుకోండి మరియు సదా కమలపుష్ప సమానమైన స్థితి అనే ఆసనముపై కూర్చుని డబల్ లైట్ స్థితిలో స్థితులవ్వండి.

6. ఈ అనంతమైన స్టేజ్‌పై నేను ఆటగాడిని. ఈ ఆటగాని స్టేజ్ అనేది సదా హర్షితముఖులుగా ఉండే అనుభవాన్ని చేయిస్తుంది. ఎటువంటి విషయమైనా గాని, దేనినైతే ప్రపంచములోనివారు ఆపదగా భావిస్తారో, దానిని ఆటగానిగా అయ్యి ఆడేవారు మరియు సాక్షీగా అయ్యి ఆ ఆటను చూసేవారు ఆ ఆపదను ఆటగా భావిస్తూ సహనశీలతా శక్తితో మనోరంజనాన్ని అనుభవం చేస్తారు.

7. ఎవరైతే స్వయము యొక్క మరియు ఇతరుల యొక్క గతాన్ని చూడరో, క్షణములో ఫుల్ స్టాప్ పెడతారో, వారు సరళచిత్తులుగా ఉంటారు మరియు ఎవరైతే సరళచిత్తులుగా ఉంటారో, వారి నయనాల ద్వారా, ముఖము ద్వారా, నడవడిక ద్వారా మధురత మరియు హర్షితముఖత అనేవి ప్రత్యక్షరూపములో కనిపిస్తాయి. ఇటువంటి సరళచిత్త స్థితి కలవారు ఇతరులను కూడా సరళచిత్తులుగా తయారుచేస్తారు. సరళచిత్తము అనగా ఏ విషయమునైతే విన్నారో, చూసారో మరియు చేసారో, అది సారయుక్తముగా ఉండాలి మరియు సారాన్నే తీసుకోవాలి.

8. ఎవరైతే సరళచిత్తులుగా ఉంటారో, వారే సదా హర్షితముగా ఉంటారు. హర్షితచిత్తులుగా ఉంటే అందరినీ ఆకర్షిస్తారు. హర్షితము అంటేనే అర్థము అతీంద్రియ సుఖములో ఊగిసలాడటము. జ్ఞానాన్ని స్మరణ చేస్తూ, అవ్యక్త స్థితిని అనుభవము చేస్తూ అతీంద్రియ సుఖములో ఊగటము, దీనినే హర్షితము అని అంటారు. దీని కొరకు సాక్షీతనపు సీట్‌పై సెట్ అయ్యి మాయ మరియు ప్రకృతి యొక్క పప్పెట్ షో ను మనోరంజనము రూపంలో చూడండి.

9. ఎవరైతే సహనశీలురుగా ఉంటారో, వారే డ్రామా యొక్క డాలుపై నిలవగలరు మరియు హర్షితంగా ఉండగలరు. సహనశీలత లేకపోతే డ్రామా యొక్క డాలును పట్టుకోవటము కూడా కష్టమవుతుంది. ఈ సమయములో ఏ కర్మలైతే చేస్తారో, అందులో చేసేవారు-చేయించేవారి యొక్క స్మృతి సదా ఉండాలి. చేయించేవారు బాబా, చేసేవారు నిమిత్తము, ఒకవేళ దీనిని స్మృతిలో ఉంచుకుని కర్మలు చేసినట్లయితే సాక్షిగా ఉంటూ పాత్రను అభినయిస్తున్నారు అన్నది అనుభవమవుతుంది.

10. మీ ప్రతి సంకల్పములో, ప్రతి మాటలో విశేషత ఉండాలి. సదా సరళ స్వభావము, సరళమైన మాటలు, సరళతా సంపన్నమైన కర్మలు ఉండాలి, ఇటువంటి సరళ స్వరూపులుగా ఉండండి. సదా ఒక్కరి మతముపై, ఒక్కరితో సర్వ సంబంధాలు, ఒక్కరి నుండి సర్వ ప్రాప్తులు, ఇలా ఒక్కరి ద్వారా సదా ఏకరసముగా ఉండే సహజ అభ్యాసులుగా అవ్వండి. సదా సంతోషంగా ఉండండి, సంతోషమనే ఖజానాను పంచండి. సంతోషమనే అలను అందరిలో వ్యాపింపజేయండి, ఇదే సత్యమైన సేవ.

11. సరళచిత్తమైన నేచర్ ఉన్నట్లయితే హర్షితంగా ఉండడంతోపాటు నయనాల ద్వారా, ముఖము ద్వారా మరియు నడవడిక ద్వారా మధురత ప్రత్యక్ష రూపంలో కనిపిస్తుంది. ఎప్పుడూ నోటి నుండి కటువచనాలు వెలువడవు. వారి మనసు, బుద్ధి, మాటలు అన్నీ ఒకే విధంగా ఉంటాయి. మనసులో ఒకటి, మాటలలో మరొకటి ఉండటము - ఇది సరళతకు గుర్తు కాదు. సరళ స్వభావము కలవారు సదా నిర్మాణచిత్తముగా, నిరహంకారిగా, నిస్వార్థముగా ఉంటారు.

12. హోలీహంసల విశేషత ఏమిటంటే - సరళచిత్తము, సరళ వాణి, సరళ వృత్తి, సరళ దృష్టి. బాప్‌దాదాకు స్వచ్ఛమైన మనసు కలవారు అందరికంటే ప్రియము, అందరికంటే సమీపము. స్వచ్ఛమైన మనసు కలవారు సదా బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉంటారు, వారి సర్వ శ్రేష్ఠ సంకల్పాలు పూర్తి అయిన కారణంగా వృత్తిలో, దృష్టిలో, మాటలలో, సంబంధ-సంపర్కాలలో సరళంగా మరియు స్పష్టంగా, ఒకే విధంగా కనిపిస్తారు.

13. బాప్‌దాదా పిల్లలందరి నడవడిక మరియు ముఖంలో, మాటలు మరియు కర్మలలో సరళతను మరియు మధురతను చూడాలనుకుంటున్నారు. ఒకవేళ ఆవేశము లేక అలసట కారణంగా ఏ కొంచెమైనా మాటలు మధురంగా లేకపోతే, ముఖము మధురంగా లేకపోతే, సీరియస్‌గా ఉంటే వారిని గుణ సంపన్నులు అని అనరు. ఎటువంటి పరిస్థితులు ఉన్నా కానీ నా గుణము ఏదైతే ఉందో, ఆ గుణము ఇమర్జ్ అవ్వాలి. బాప్ దాదా ఎలా ఉంటారో అచ్చంగా అవే గుణాలు, అదే కర్తవ్యము, అవే మాటలు, అవే సంకల్పాలు అనుభవమవ్వాలి, వీరు వారి లాగానే అనిపిస్తున్నారు అని అందరి నోటి నుండి వెలువడాలి.

14. ఇప్పుడిప్పుడే శబ్దములోకి రావటము, ఇప్పుడిప్పుడే శబ్దము నుండి అతీతముగా వెళ్ళటము, ఎంతగా ఈ అభ్యాసము సరళము మరియు సహజము అయిపోతుందో, అంతగా సంపూర్ణత సమీపంగా కనిపిస్తుంది. సంపూర్ణ స్టేజ్‌కి గుర్తు - వారి పురుషార్థము సరళమైపోతుంది. స్మృతి యాత్ర, సేవ రెండూ సహజ పురుషార్థంలోకి వస్తాయి. ఎప్పుడైతే రెండూ సరళముగా మరియు సహజముగా అనుభవమవుతాయో, అప్పుడు సంపూర్ణత యొక్క అవస్థ ప్రాప్తించబోతుంది అని భావించండి.

15. మనసు, వాణి, కర్మలలో సరళత మరియు సహనశీలత ఈ రెండూ అవసరము. ఒకవేళ సరళత ఉంది, సహనశీలత లేదు అంటే కూడా అది శ్రేష్ఠమైనది కాదు. సరళతతోపాటు సహనశీలత ఉన్నట్లయితే శక్తి స్వరూపులు అని అంటారు. శక్తుల చిత్రాలలో సరళత మరియు సహనశీలత, రెండు గుణాలను చూపిస్తారు. ఇప్పటి రిజల్టు ప్రకారం ఒక్కోచోట సహనశీలత ఎక్కువగా ఉంది, ఒక్కోచోట సరళత ఎక్కువగా ఉంది. ఇప్పుడు ఈ రెండింటినీ సమానము చేయండి.

16. ఎవరెంత స్వయం సరళంగా ఉంటారో, అంతగానే స్మృతి కూడా సరళంగా ఉంటుంది. ఎవరైతే ప్రతి విషయంలో స్పష్టంగా మరియు స్వచ్ఛంగా ఉంటారో, వారు అంతే సరళంగా ఉంటారు. స్వయం ఎలా ఉంటారో, వారి రచనలో కూడా అవే సంస్కారాలు ఉంటాయి. కావున ప్రతి గుణము యొక్క ప్రాక్టికల్ స్వరూపంగా, ఉదాహరణగా అవ్వండి.

17. స్వచ్ఛమైన మనసు కల పిల్లలు బాప్‌దాదాకు అందరికంటే ప్రియమైనవారు. స్వచ్ఛమైన మనసు కలవారు సదా బాప్‌దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉంటారు. వారు వృత్తిలో, దృష్టిలో, మాటలలో, సంబంధ-సంపర్కాలలో సరళంగా మరియు స్పష్టంగా ఒకే విధంగా కనిపిస్తారు. సరళతకు గుర్తు - మనసు, బుద్ధి, మాటలు ఒకే విధంగా ఉండటము. మనసులో ఒకటి, మాటలో మరొకటి ఉండటము - ఇది సరళతకు గుర్తు కాదు. సరళ స్వభావము కలవారు సదా నిర్మాణచిత్తముగా, నిరహంకారిగా, నిస్వార్థంగా ఉంటారు. వారు సరళచిత్తము, సరళ వాణి, సరళ వృత్తి, సరళ దృష్టి కలవారిగా ఉంటారు.

18. ఏ విధంగా కొందరికి విశేషమైన నేచర్ ఉంటుంది, వద్దు అనుకున్నా కానీ ఆ నేచర్‌కు వశమై నడుస్తూ ఉంటారు. ఇలా ఉండాలని నేను కోరుకోవటం లేదు కానీ ఇది నా నేచర్ అని అంటారు. అదే విధంగా పిల్లలైన మీ నేచర్ ఎంత సరళంగా ఉండాలంటే వీరు సహజ యోగులు, స్వతహా యోగులు అని అందరికీ అనుభవమవ్వాలి. ఏం చెయ్యాలి, ఎలా యోగం జోడించాలి... ఈ విషయాలన్నీ సమాప్తమవ్వాలి. సదా సహయోగులుగా ఉన్నారు అనగా యోగులుగా ఉన్నారు. ఈ ఒక్క విషయాన్ని నేచర్‌గా మరియు న్యాచురల్‌గా చేసుకున్నట్లయితే అన్ని సబ్జెక్టులలో పర్ఫెక్ట్ అయిపోతారు.

19. సర్వస్వ త్యాగీ పిల్లలలో ముఖ్యంగా సరళత మరియు సహనశీలతా గుణాలు తప్పకుండా ఉంటాయి. ఇటువంటి పిల్లలు స్వయం హర్షితంగా ఉంటారు మరియు సర్వులను ఆకర్షితం చేస్తారు. వారు పరస్పరం స్నేహీలుగా అవుతారు. ఒకవేళ సరళత లేకపోతే స్నేహము కూడా ఉండదు. ఏ విధంగా సాకార రూపంలో చూసారు, ఎంత నాలెడ్జ్‌ఫుల్‌గా ఉన్నారో, అంతగానే సరళ స్వభావము ఉంది. వృద్ధులతో వృద్ధులుగా, చిన్నపిల్లలతో చిన్నవారిగా ఉన్నారు.

20. సరళతను తీసుకువచ్చేందుకు కేవలము ఒక్క విషయాన్ని ధ్యాసలో ఉంచుకోవాలి. మీ స్థితి స్తుతి ఆధారంగా ఉండకూడదు. కొంతమంది పిల్లలు కర్తవ్యము యొక్క ఫలం పట్ల ఎక్కువగా కోరికను పెట్టుకుంటారు అందుకే ఒకవేళ స్తుతి జరగకపోతే స్థితి అలజడిలోకి వచ్చేస్తుంది. నింద జరిగితే అనాథలుగా అయిపోతారు. తమ స్టేజ్‌ను వదిలి తండ్రిని కూడా మర్చిపోతారు అందుకే స్తుతి ఆధారంగా స్థితిని ఉంచుకోకూడదు.

21. ఎవరైతే సరళ స్వభావము కలవారు ఉంటారో, వారిలో సర్దుబాటు శక్తి స్వతహాగా ఉంటుంది. సరళ స్వభావము కలవారు అందరికీ సహయోగులుగా మరియు స్నేహీలుగా కూడా ఉంటారు మరియు ఎంత సరళ స్వభావము కలవారిగా ఉంటారో, అంతగా మాయ కూడా తక్కువగా ఎదుర్కొంటుంది. సరళ స్వభావము కలవారికి వ్యర్థ సంకల్పాలు నడవవు. వారి సమయము కూడా వ్యర్థంగా పోదు. వారి బుద్ధి విశాలంగా మరియు దూరదృష్టి కలదిగా ఉంటుంది, అందుకే వారి ఎదురుగా ఏ సమస్య కూడా ఎదుర్కోలేదు.

22. స్వచ్ఛత కూడా సరళతకు గుర్తు. ఎంత సరళత ఉంటుందో, అంత స్వచ్ఛత ఉంటుంది అందుకే అందరినీ తమవైపుకు ఆకర్షితం చేస్తారు. ఎప్పుడైతే తమ స్వభావాన్ని సరళంగా చేసుకుంటారో, అప్పుడే సత్యత మరియు స్వచ్ఛత కూడా ఉంటుంది. సరళ స్వభావము కలవారు బహురూపిగా కూడా అవ్వగలరు. ఇటువంటి సరళ స్వభావం కలవారు సదా హర్షితంగా ఉంటారు మరియు సర్వులను ఆకర్షిస్తారు.

23. ఎవరు ఎటువంటి కర్మలు చేస్తారో, దాని అనుసారంగానే వారికి పేరు కూడా వస్తుంది. ఒకవేళ కర్మలు శ్రేష్ఠంగా ఉన్నట్లయితే, శ్రేష్ఠమణి అన్న పేరు వస్తుంది. శ్రేష్ఠమణిగా అయ్యేందుకు మనసు, వాణి, కర్మలలో సరళత మరియు సహనశీలతా గుణాలు అవసరము. ఒకవేళ సరళత ఉంది కానీ సహనశీలత లేకపోతే, వారిని శ్రేష్ఠము అని అనరు, అందుకే సరళత మరియు సహనశీలత రెండూ కలిపి ఉండాలి.

24. అవ్యక్త స్థితి అనే అద్దాన్ని స్వచ్ఛముగా మరియు స్పష్టముగా చేసుకునేందుకు సరళత, శ్రేష్ఠత మరియు సహనశీలత – ఈ మూడు విషయాలపై అటెన్షన్ పెట్టండి. ఒకవేళ ఈ మూడింటిలో ఏ ఒక్కదానిలో లోటు ఉన్నా అద్దముపై కూడా ఆ లోటు అనే మరక కనిపిస్తుంది, అందుకే ఏ కార్యము చేసినా అందులో సాధారణత కనిపించకూడదు, సాధారణతను శ్రేష్ఠతలోకి మార్చండి. ప్రతి కార్యములో సహనశీలతను మరియు వాణిలో సరళతను ధారణ చెయ్యండి, అప్పుడు సేవలో సఫలత కనిపిస్తుంది.

25. సహనశీలత కల పిల్లలెవరైతే ఉన్నారో, వారు తమ సహనశీలతా శక్తితో ఎటువంటి కఠోర సంస్కారము కలవారినైనా, ఎటువంటి కఠిన కార్యమునైనా శీతలముగా తయారుచేసేస్తారు మరియు సహజము చేసేస్తారు. సహనశీలతా గుణము కలవారు గంభీరముగా ఉంటారు మరియు లోతులలోకి వెళ్తారు. వారు ఎప్పుడూ గాభరాపడరు, లోతులలోకి వెళ్ళి సఫలతను ప్రాప్తి చేసుకుంటారు.

26. సహనశీలత కలవారు బాహ్య వైబ్రేషన్లకే కాకుండా, మనసులో ఉత్పన్నమయ్యే సంకల్పాలను చూసి కూడా గాభరాపడరు. తమ సహనశీలతతో ఎదుర్కుంటారు మరియు ముఖము ద్వారా సదా సంతుష్టముగా మరియు ప్రసన్నచిత్తులుగా కనిపిస్తారు. వారి నయనాలలో మరియు హావభావాలలో ఎప్పుడూ అసంతుష్టత కనిపించదు. వారు సంతుష్టమణులుగా ఉన్న కారణముగా సదా హర్షితముగా ఉంటారు.

27. ఈ సహజయోగీ జీవితములో ఒకవేళ కష్టాలు అనుభవమైనట్లయితే ఇక సహజముగా ఎలా రాజ్యము చేస్తారు. ఇక్కడి సంస్కారాలనే అక్కడికి తీసుకువెళ్తారు. చూడండి, మీ స్మృతిచిహ్నముగా దేవతల చిత్రాలనేవైతే తయారుచేస్తారో వారి ముఖములో సరళతను తప్పకుండా చూపిస్తారు. కనుక ఎవరు ఎంత సహజ పురుషార్థులుగా ఉంటారో అంతగానే వారు మనసాలో కూడా సరళముగా, వాచాలో కూడా సరళముగా, కర్మలలో కూడా సరళముగా ఉంటారు. వారినే ఫరిశ్తా అని అంటారు.

28. మీరందరూ మాస్టర్ విశ్వ నిర్మాతలు. ఈ స్మృతి ద్వారా నిర్మానతా గుణము సహజముగా వచ్చేస్తుంది మరియు ఎక్కడైతే నిర్మానత అనగా సరళత న్యాచురల్ రూపములో ఉంటుందో, అక్కడికి ఇతర గుణాలు కూడా ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. కనుక సదా ఈ స్మృతి స్వరూపములో స్థితులై ఉంటూ ప్రతి సంకల్పాన్ని మరియు కర్మను చెయ్యండి. అప్పుడిక ఈ చిన్న-చిన్న విషయాలేవైతే ఎదిరించేందుకు వస్తాయో అవి ఎలా అనిపిస్తాయంటే పెద్ద వయసు కలవారి ముందు చిన్న-చిన్న పిల్లలు బాల్యపు ఆటలు ఆడినట్లుగా అనిపిస్తాయి. వారిపై వాటి ప్రభావమేమీ పడదు.

29. బాబాను భోళానాథుడు అని అంటారు, కానీ దాని అర్థం విషయాలను ఎదుర్కోలేనంత భోళానాథుడు అని కాదు. వారు భోళానాథునితోపాటు ఆల్మైటీ అథారిటీ (సర్వశక్తివంతుడు) కూడా. మీరు కూడా మీ శక్తి స్వరూపాన్ని మరచి కేవలం అమాయకులుగా అవ్వకండి, లేదంటే మాయ బుల్లెట్ తగులుతుంది. మాయ మిమ్మల్ని ఎదిరించే కంటే ముందే నమస్కారము చేసే విధముగా అంతటి శక్తి స్వరూపులుగా అవ్వండి. చాలా సావధానులుగా, జాగ్రత్తగా, తెలివిగా ఉండండి.

30. బాప్‌దాదా వరదానము ఏమిటంటే – సదా సంతోషముగా ఉండండి, సంతోషమనే ఖజానాను పంచండి, సంతోషపు అలను అందరిలోనూ వ్యాపింపజేయండి. మీ ముఖముపై సదా సంతోషముతో కూడిన చిరునవ్వు మెరుస్తూ ఉండాలి. అటువంటి హర్షితముఖులుగా ఉండండి. దీని కోసం మాటలలో మధురత, సంతుష్టత, సరళతకు చెందిన నవీనత తప్పకుండా ఉండాలి. బ్రాహ్మణ ఆత్మల మాటలు సాధారణ మాటలుగా ఉండకూడదు. ప్రతి కర్మలో ఎటువంటి నవీనత ఉండాలంటే, ప్రతి ఒక్కరూ దాని నుండి ప్రాప్తిని అనుభవము చేయాలి.